# ఛల్ మోహనరంగా!

నీకూ నీవారు లేరు
నాకూ నా వారు లేరు
ఏటి ఒడ్డునా ఇల్లు కడదము
పదరా ఛల్ మోహనరంగా!
నీకు నాకూ జోడు కలసెను గదరా ఛల్ మోహనరంగా!

మారు మల్లీ తోటలోన
మంచినీళ్ళ బావి కాడ
ఉంగరాలు మరిచి వస్తిని
గదరా ఛల్ మోహనరంగా!

కంటీకి కాటుకెట్టి
కడవా సంకానబెట్టి
కంటినీరు కడవనింపితి
గదరా ఛల్ మోహనరంగా!

గట్టు దాటి పుట్ట దాటి
ఘన మయిన ఊరు దాటి
అన్ని దాటి అడవి బడితిమి
గదరా ఛల్ మోహనరంగా!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నీకూ నాకూ జోడు అయితే
మల్లె పూలా తెప్పగట్టీ
తెప్పమీదా తేలి పోదాము
పదరా ఛల్ మోహనరంగా!

అదిరా నీ గుండెలదురా
మధురా వెన్నెలరేయి
నిదరాకూ రమ్మంటిని
కదరా ఛల్ మోహనరంగా!

ఛల్ మోహనరంగా! పాట ఎంతో ప్రసిద్ధమైనది. ఈ పాట రూపాంతరం చెందుతూ , జిల్లాని బట్టి పాటలోని వాక్య సంపద మారుతూ ఉంటుంది అని విన్నాను. మీకు తెలిసిన ఆ ఇతర రూపాలు పంపించమని విన్నపము.

**Keywords: chal mOhanarangA pATa, jAnapada saahityam, janapada sAhityam, jAnapada gEyAlu, gEyamulu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com